సూర్య
నేటి దినపత్రిక
తూర్పు గోదావరి
మంగళవారం,3 ఏప్రిల్ 2018 8పేజీలు
Tue, 03 April 2018
epaper.suryaa.com//c/27563595

# ఉత్తమ స్టూడెంట్ ప్రాజెక్టుగా
# 'అనాలిసిస్ ఆఫ్ లాగ్ డేటా యూజింగ్ స్పార్క్ స్ట్రీమింగ్ ఇన్ స్కాలా'



**కాకినాడ, మేజర్‌న్యూస్:** సృజనాత్మకతకు సాంఘికాభివృద్ధిని పెంపొందించేందుకు టిసిఎస్ సంస్థ వివిధ కళాశాలలతో ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో టిసిఎస్ సంస్థ వివిధ కళాశాలలకు ప్రాజెక్టలను కేటాయించగా 2016-17 బ్యాచ్‌కు సంబంధించి జెఎన్‌టియుకె యుసిఇకె సిఎస్ఈ విభాగం విద్యార్థులు చేపట్టిన 'అనాలిసిస్ ఆఫ్ లాగ్ డేటా యూజింగ్ స్పార్క్ స్ట్రీమింగ్ ఇన్ స్కాలా' అంశం ఉత్తమ స్టూడెంట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైంది. ఈ ప్రాజెక్ట్‌ను దిగ్విజయంగా నిర్వహించిన విద్యార్థులు గుత్తా విజయకుమార్, రొంగల వెంకట సూర్య వివేక్, దండా చంద్రముఖి, మార్తి ప్రియాంకలకు హైదరాబాద్ టిసిఎస్ వైస్ ప్రెసిడెంట్ & రీజనల్ హెడ్ వి.రాజన్న హైదరబాద్ టిసిఎస్ కార్యాలయంలో బంగారు పతకం, నగదు, ధృవీకరణ పత్రాలను అందించి సత్కరించారు. అలాగే 2016-17 బ్యాచ్‌లో జెఎన్‌టియుకె యుసిఇకె పెట్రోలియం ఇంజనీరింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన చోడవరపు వి.నాగ కళ్యాణిను ఉత్తమ విద్యార్థినిగా ఎంపిక చేసి అవార్డును అందజేశారు. ఈ అవార్డును వి.రాజన్న చేతుల మీదుగా నాగ కళ్యాణి తరపున ఆమె తల్లిదండ్రులు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డులను అందుకున్న విద్యార్థులను ఉపకులపతి ప్రొ.విఎస్ఎస్.కుమార్, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.చంద్రశేఖర్ అభినందనలు తెలియజేశారు.